నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
24 జూలై 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# సముద్రమంత అవకాశాలు

## (ఐఎన్‌సెట్- 01/2024)

## మొత్తం ఖాళీలు: 741

పదో తరగతి/ఇంటర్/ డిగ్రీ/ ఐటీఐ పాసయ్యారా? మంచి జీతభత్యాలు, పదోన్నతులతో కూడిన జాబ్స్ కోసం ఎదురుచూస్తున్నారా? దేశ సేవలో భాగస్వామ్యం కావడంతో పాటు చక్కటి కొలువు కోసం ఎదురుచూస్తున్నారా? అయితే మీ కోసమే ఈ నోటిఫికేషన్. నావికాదళంలో సివిలియన్ పోస్టుల భర్తీకి ఏటా నిర్వహించే సివిలియన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఐఎన్‌సెట్)-01/2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఆ వివరాలు సంక్షిప్తంగా...



**ఐఎన్‌సెట్-01/2024**

- ఇండియన్ నేవీ సివిలియన్ ఎంట్రన్స్ టెస్ట్. ఈ పరీక్ష ద్వారా నావికాదళంలో సివిలియన్ పోస్టులను భర్తీ చేస్తారు.

**మొత్తం ఖాళీలు:** 741

**పోస్టులు:** గ్రూప్ బీ (చార్జ్‌మ్యాన్, సైంటిఫిక్ అసిస్టెంట్), గ్రూప్ సీ (డ్రాఫ్ట్స్‌మ్యాన్), ఫైర్‌మ్యాన్, ఫైర్ ఇంజిన్ డ్రైవర్, ట్రేడ్స్‌మ్యాన్ మేట్, పెస్ట్ కంట్రోల్ వర్కర్, కుక్, ఎంటీఎస్.

**పోస్టుల వారీగా అర్హతలు**

- **చార్జ్‌మ్యాన్:** బీఎస్సీ (ఎంపీసీ) లేదా కెమికల్ ఇంజినీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా ఉత్తీర్ణత.
- **సైంటిఫిక్ అసిస్టెంట్:** బీఎస్సీ (ఫిజిక్స్ లేదా కెమిస్ట్రీ లేదా ఎలక్ట్రానిక్స్ లేదా ఓషనోగ్రఫీ) లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- **డ్రాఫ్ట్స్‌మ్యాన్:** పదో తరగతి ఉత్తీర్ణతతోపాటు రెండేండ్ల డ్రాఫ్ట్స్‌మ్యాన్ ఐటీఐ ఉత్తీర్ణత.
- **ఫైర్‌మ్యాన్:** పదో తరగతి ఉత్తీర్ణతతోపాటు గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఎలిమెంటరీ లేదా బేసిక్ లేదా ఆగ్జిలరీ ఫైర్ ఫైటింగ్ కోర్సు చేసి ఉండాలి.
- **కుక్:** పదో తరగతితోపాటు సంబంధిత రంగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **ఎంటీఎస్:** పదో తరగతి ఉత్తీర్ణత లేదా తత్సమాన కోర్సు లేదా ఐటీఐ ఉత్తీర్ణత.
- **ట్రేడ్స్‌మేట్:** పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ సర్టిఫికెట్ ఉండాలి.
- **వయస్సు:** 18-25/27 ఏండ్ల మధ్య ఉండాలి. చార్జ్‌మ్యాన్, సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకు 30 ఏండ్లు మించరాదు.

**నోట్:** ఫైర్‌మ్యాన్ పోస్టులకు నిర్దేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి.

**ఎంపిక విధానం**

- ఆన్‌లైన్ - కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ అండ్ ఎండ్యూరెన్స్ టెస్ట్ (అవసరమైన పోస్టులకు) డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా

**సీబీటీ:** ఈ పరీక్షలో జనరల్ ఇంటెలిజెన్స్, జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 25 ప్రశ్నల చొప్పున ఇస్తారు.

- మొత్తం 100 ప్రశ్నలు. పరీక్ష కాలవ్యవధి 90 నిమిషాలు.

**ముఖ్యతేదీలు**

AUG 02

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

చివరితేదీ: ఆగస్టు 2

వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in